విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ 57వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక గణేష్ నగర్‌లోని చల్లా మరియదాసు నివాస గృహం వద్ద బుధవారం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సీపీఐ నగర సమితి సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న ప్రారంభించారు. గుంటూరు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకు సుమారు 2000 మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. మరియదాసు మాట్లాడుతూ, స్థానిక ప్రజల కోరిక మేరకు రెండోసారి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డాక్టర్ రవి కంటి పరీక్షలు నిర్వహించారు. 57వ డివిజన్ సభ్యులు ఆకాష్, చల్లా పూర్ణ, యేసు రత్నం, కనకయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

కురగల్లు శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి: సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని బుధవారం కురగల్లు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వైసీపీ నాయకులు కట్టె పోగు ఉదయ భాస్కర్ తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పిల్లలకు పంపిణీ చేశారు.

ఘనంగా జగన్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : సీఎం జగన్ జన్మదినాన్ని బుధవారం తాడికొండలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నవరత్నాల రథసారథి పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సర్పంచ్ తోకల సరోజిని నరసింహారావు,జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, షేక్ మొయినుద్దీన్, అబ్దుల్ హుస్సేన్, ఉండవల్లి నరసింహారావు, నూతక్కి అప్పారావు, రాచకొండ సాంబశివరావు, శ్రీనివాసరావు, ఇస్మాయిల్, చందు పాల్గొన్నారు.

బ్లడ్ డొనేషన్ క్యాంప్

విశాలాంధ్ర-మంగళగిరి : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని ఆయన చెప్పారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర-రెంటచింతల : సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని జెడ్పీ వైస్ చైర్మన్ శౌరిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెంటచింతలలో బుధవారం స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పూజల పుష్పవతి, మండల కన్వీనర్ రామయ్య, ఎంపీపీ చౌడేశ్వరిలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బర్త్ డే కేక్ కట్ చేశారు. మద్దిరాల కృష్ణారెడ్డి, మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, ఏరువ ప్రతాపరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, సీతారామిరెడ్డి, కట్టమూరి నాగేశ్వరరావు, బొంకూరి తిరుపతిరావు, పాముల సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

సాంకేతిక విద్య జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర, పిడుగురాళ్ల: నేటి బాలలకు సాంకేతిక విద్య అందించటం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు.- స్థానిక మండలపరిషత్ హైస్కూల్ లో జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిపారు. 8వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ, నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశారన్నారు. ఇంగ్లీషులో ఉత్తమంగా రాణించేందుకు ట్యాబ్‌ల ద్వారా మరింత సాంకేతిక విద్యను దగ్గర చేశారన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర, పిడుగురాళ్ల: మండలంలోని జూలకల్లులో ఎస్‌బిఎస్ గ్రూప్ కంపెనీ ఎండి ప్రదీప్, డైరెక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో సుమారు 150మందికిపైగా పేద మహిళలకు చీరలు పంపిణీచేశారు. అనంతరం అనాధపిల్లలకు ఆర్థికసాయం చేయటంతోపాటు వారికి వస్త్రాలు అందజేశారు.

సెల్వీ సిస్టర్‌కు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు

విశాలాంధ్ర, పిడుగురాళ్ల: పట్టణంలోని సెయింట్‌ఆన్స్ స్కూల్‌లో ఇంగ్లీషుమీడియం ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సెల్వీ సిస్టర్‌కు మంగళవారం విజయవాడ ఎ కన్వెన్షన్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం జగన్మోహనరెడ్డి ఉత్తమ సేవా ఉపాధ్యాయురాలు ప్రశంసపత్రాన్ని అందజేశారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ (మెడికల్)గుంటూరు జిల్లా అధ్యక్షులు మద్దు ప్రేమ జ్యోతిబాబు ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ పంపిణీ చేశారు. అనంతరం మద్దు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అమలు చేస్తున్నారన్నారు. వైద్య రంగానికి ఎనలేని మేలు చేసి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నారని తెలియజేశారు. జాయింట్ సెక్రటరీ డక్కుమళ్ళ సాంబశివరావు, రాజారావు, భాస్కర్, కె.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మోపర్తి శ్రీను, డొక్క జార్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏటుకూరు జగనన్న కాలనీలను జాయింట్ కలెక్టర్ రాజకుమారి బుధవారం ఆకస్మిక తనిఖీ జరిపి కాలనీ ప్రగతిని పర్యవేక్షించినారు. కాలనీ నిర్మాణ పనులను ఏటుకూరు 1 నుండి 4 లేఔట్ లలోని కాంట్రాక్టర్లతో చర్చించారు. కాలనీలోని అంతర్గత రోడ్లు రిపైర్లు పనులు త్వరిత గతిన ప్రారంభించుటకు చర్యలు తీసుకోనవలసినదిగా మునిసిపల్ ఇంజనీర్లును, గృహ నిర్మాణములకు అవసరమైన సిమెంట్, ఇనుము, గ్రావెల్ సరఫరా చేయాలని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు మెరుగ్గా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

'సంక్షేమ' సీఎం జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షేమ సీఎం వైఎస్ జగన్ అని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. సీఎం పుట్టినరోజు పురస్కరించుకుని బుధవారం ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. ప్రజలందరూ వైసీపీ వెంట ఉన్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముస్తఫా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం జగన్ పరిపాలన సుపరిపాలనగా, సంక్షేమ పాలనగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై సాగుతుందని చెప్పారు. డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్.సజీల, నూరి ఫాతిమా, కార్పొరేటర్లు కామిరెడ్డి రంగారెడ్డి, మొహమూద్, పాపతోటి అంబేడ్కర్, యిర్రి ధనలక్ష్మీ, వైసీపీ నాయకులు వాకా శ్రీనివాసరెడ్డి, అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ కర్నుమా, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలకుడు...

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల కార్యాలయంలో బుధవారం మండల పరిషత్తు అధ్యక్షులు యేచూరి సునీతాసాయిశంకర్ ఆధ్వర్యంలో జగన్ 50వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యార్డు చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ సునీత సాయిశంకర్, యార్డు చైర్మన్ వి.గోపాల్ మాట్లాడుతూ, సీఎం జగన్ సంక్షేమాభివృద్ధి పథకాలతో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ధర్మవరం సచివాలయాల్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబాయి, ఊరుబిండి ఏగయ్య, చల్లా శ్రీనివాసరావు, గంగారపు వెంకటరెడ్డి, చాట్ల శాంతరమేష్, కటకం చినవెంకటయ్య, బుచ్చిబాబు, వెంకట్రామయ్య, టి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ గుప్తా, ఏపీఓ వెంకటేశ్వర్లు, వెలుగొండారెడ్డి, శివప్రసాద్, సెక్రటరీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపిపి షేక్. షహెలా నర్గీస్ పేర్కొన్నారు. సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మునగపాడులో ఎంపీపీ పాఠశాలలో కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం జీవ వైవిధ్యమండలి సహకారంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో లాంప్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ కె.సాల్మన్‌పాల్ ఏర్పాటు చేసిన ఔషధ మొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలను జడ్పీటిసి దాసరి కత్రేణమ్మ తో కలిసి పాఠశాలలో మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించి సర్వ మానవాళి ఆరోగ్యంగా జీవించడానికి మొక్కలు ఎంతో కీలకమని తెలియ జేశారు. సర్పంచ్ షేక్. నూర్జహాన్, ఉప సర్పంచ్ సాకే గోవిందు, ఎంపీటీసీ ఖాసిం సాహిద్, షేక్ సలీమ్, సుభానీ, బాజి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉర్దూ భాష అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-గుంటూరు : ఉర్దూ భాష అభివృద్ధికి, మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎం.డి ఖాసీం అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సీఈడీఎం(సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్) ఆధ్వర్యంలో ఉర్దూ మాధ్యమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వం ఎంతోమంది నైపుణ్యం గల అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి ఈ స్టడీ మెటీరియల్ రూపొందించిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అత్యధిక మార్కులు పొందే విధంగా కృషి చేయాలని అన్నారు. సకాలంలో ఈ మెటీరియల్ రూపొందించడానికి కృషిచేసిన సీఈడీఎం డైరెక్టర్ డాక్టర్ మస్తాన్ వలి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మతీన్, ఉపాధ్యాయులు ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులకు ముందస్తు నోటీసులు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం యడ్లపల్లిలో సీఎం జగన్ జన్మదినోత్సవ సభను పురస్కరించుకుని పోలీసులు సీపీఐ నాయకులకు ముందస్తు అరెస్టు నోటీసులను జారీ చేయడం పట్ల పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి పి. నాగాంజనేయులు , రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తీవ్రంగా ఖండించారు. యడ్లపల్లిలో జరుగుతున్న సిఎం సభకు వెళ్ళరాదని అక్కడ ఎలాంటి ఆందోళనలు, చేయరాదంటూ మంగళవారం రాత్రి రేపల్లె, భట్టిప్రోలు పోలీసులు తమకు ముందస్తు నోటీసులు జారీ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రజల తరుపున ప్రజా సమస్యలను చెప్పుకోవడం కూడా నేరం అంటూ నోటీలును జారీ చేయడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యలపై వామ పక్ష పార్టీల గొంతు నొక్కాలనుకుంటే రానున్న రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని నాగాంజనేయులు, బాలాజీలు హెచ్చరించారు.

పంట నష్టపరిహారం అంచనా వేస్తాం



విశాలాంధ్ర-దుగ్గిరాల : తుఫాన్ ప్రభావితం వల్ల అధిక వర్షాలకు కోతకు వచ్చిన సమయంలో పంటలు దెబ్బతినడం జరిగిందని, గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ సిబ్బంది, రెవెన్యూ శాఖ పరిశీలించి పంట నష్టపరిహారం అంచనా వేస్తామని వ్యవసాయ అధికారి పి.శిరీష అన్నారు. వ్యవసాయ అధికారులతో కలిసి పెనుమూలి దుగ్గిరాలలో బుధవారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ దెబ్బతిన్న పంట పొలాలను గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ పంట నష్టపరిహారం అంచనా వేసి నష్టపోయిన రైతులు జాబితాను సోషల్ ఆడిట్ కోసం రైతు భరోసా కేంద్రంలో సచివాలయంలోనూ ప్రదర్శన గురించి ఏమైనా సవరణలో ఉంటే నిర్ధారించి వారిని సవరించిన తర్వాత గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు సర్టిఫికెట్ చేసిన తర్వాత జిల్లా కార్యాలయానికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల దుర్గారావుకు సీపీఐ నేతల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు చువ్వ గుచ్చుకొని గాయపడిన సీపీఐ నాయకులు కంచర్ల దుర్గారావును బుధవారం తాడేపల్లి ప్రకాష్ నగర్ వారి నివాసంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, గుడ్డంటి శివ, షేక్ బాషా, షేక్ మీరా వలి పరామర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల దుర్గారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మహిళ ఆత్మహత్య

భాగ్యరేఖ (ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర-పొన్నూరు: మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. భర్త వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆమె తల్లడిల్లిపోయింది. పద్ధతి మార్చుకోవాలని చెప్పినా భర్తకు చెప్పినా మారకపోవడంతో, చివరికి గత్యంత లేని పరిస్థితుల్లో తాము నివసిస్తున్న అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది.గుంటూరు జిల్లా పొన్నూరు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన భాగ్యరేఖ(32) మహిళా వలంటీర్ 13 సంవత్సరాల క్రితం జాలాది జగన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. ఒక పాప, ఒక బాబు జన్మించారు. చేబ్రోలు మండలం నారాకోడూరు సచివాలయంలో పనిచేస్తున్న తన భర్త జగన్ అదే సచివాలయంలో పనిచేస్తున్న మరో మహిళా ఉద్యోగితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. విసుకు చెందిన ఆమె తీవ్ర మనస్తాపంతో బుధవారం అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై భార్గవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భాగ్యరేఖ అమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆర్టీసీ కార్మికుల నిరసన

విశాలాంధ్ర, తెనాలి : ఎపియస్ ఆర్‌టిసి రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం తెనాలి ఆర్‌టిసి బస్టాండింగ్ దగ్గర కార్మికులు ఎర్రబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెనాలి డిపో ఉద్యోగుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ కన్నా మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని సమస్యలు పరిష్కరించాలని అనేక పర్యాయములు విన్నవించినప్పటికి ఎలాంటి పరిష్కార మార్గం లేకుండా పోయిందని అందుకు గేట్‌మీటింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అలవెన్సులు లేక సప్లిమెంటరి బిల్లుల ద్వారా చెల్లించమని ఎన్నోసార్లు అడిగాము అన్నారు. ఉద్యోగులలో అసంతృప్తి పెరిగిపోతుందన్నారు. వచ్చే నెలలో అఫ్‌లోడ్ చేస్తామని చెబుతున్నారు. క్రింది స్థాయి ఉద్యోగుల నుండి వస్తున్న ఒత్తిడి దృష్ట్యా విధిలేని పరిస్థితుల్లో మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారో ఏ అధికారి కూడా స్పష్టమైన సమాచారం ఇవ్వడంలేదని చెప్పారు. వాట్సప్ మెసేజ్‌లు చూపిస్తున్నారే కాని సమస్యకు పరిష్కారాన్ని చూపకపోవడం శోచనీయమన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్‌టిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులు హెచ్చు సంఖ్యలో పాల్గొని గేట్‌మీటింగ్ నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, బాలాజీరావుపేటలో వెస్ట్ కెనాల్ మార్జిన్ మీద తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. అదే రీతిలో తెనాలి మండలం, పెదరావూరులో జగనన్న కాలనీ లేఔట్‌లో కూడా జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో కూడా మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం నేటి పరిస్థితులలో అవసరమని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. చెట్ల వలనే ప్రజలకు ఆక్సిజన్ వస్తుందని అది గుర్తించి అందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి చెట్లను నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైయస్ఆర్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డుల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి పురపాలక సంఘ కమీషనర్ తమ సిబ్బందితో మంగవాళం 12,13,14,15,16 వార్డులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా సచివాలయాలలో సెక్రటరీలు తమ విధులను ప్రభుత్వము వరాఇ ఆదేశముల ప్రకారం నిర్వహిస్తున్నారో? లేదో? గమనించేందుకు తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అర్హులైన లబ్దిదారులకు అందుచున్నవో? లేదో? అడిగి తెలుసుకున్నారు. వార్డు సెక్రటరీలు నిర్వహించవలసిన రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయవలసిన బ్యానర్లను, బోర్డులను కూడా పరిశీలించారు. వార్డు సెక్రటరీలతో కమీషనర్ జశ్వంత్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు నిర్దేశించిన జాబ్ చార్టు ప్రకారం మరియు ఇతర శాఖల ఉన్నతాధికారుల ఆదేశం ప్రకారం తమ విధులను నిర్వహించాలని చెప్పారు. సచివాలయంకు వచ్చు ప్రజలతో మర్యాదగా స్నేహ పూర్వకంగా ప్రవర్తించాలన్నారు. వారి పనులను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : సీఎం జగన్ జన్మదినం సందర్భంగా బ్రాడీపేటలోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టే కవిత ఆధ్వర్యంలో బుధవారం నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. సోషల్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గనిక ఝాన్సీ రాణి, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల విజయమాధవిని ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం కృష్ణప్రియ మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా విజయమాధవి, పేద విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివన్నారు.ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న ఝాన్సీ రాణి సేవలు హర్షణీయమని అన్నారు. గుంటూరు వెస్ట్ సోషల్ మీడియా కన్వీనర్ కేతావత్ రవీంద్ర నాయక్, అన్నదాన సత్రం డైరెక్టర్ కె.దుర్గ, వైసీపీ నాయకులు నాగేశ్వరరావు, కంభంపాటి ప్రకాష్, రత్నకుమారి, ఉపాధ్యాయులు సరిత, శంకరరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-తాడికొండ : ఫలించు ద్రాక్షావల్లి మినిస్ట్రీస్ (తాడికొండ) ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవరెండ్ మార్పు ఆశీర్వాదం క్రిస్మస్ సందేశాన్ని అందించారు. మానవాళి రక్షణ కోసం ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. మొగిలి జకరయ్య, నాగండ్ల యోహాను, జయప్రసాద్, చంద్రశేఖర్, సముద్రాల చిన్న కోటేశ్వరరావు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

యేసుక్రీస్తు జీవితం ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రేమ,కరుణ అందరికి పంచిన యేసుక్రీస్తు జీవితం అందరికి ఆదర్శనీయమని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. స్థానిక సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. సీఎం జగన్ జన్మదినోత్సవాన్ని నాయకులు, ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

మెరుగైన లైటింగ్‌తో వీధి దీపాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో ప్రధాన రహదారుల్లో మెరుగైన లైటింగ్ ఉండేలా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి మణిపురం వంతెన వరకు ఉన్న ప్రస్తుతం ఉన్న 135 వాట్స్ సెంట్రల్ మీడియన్స్ ఎల్.ఈ.డి. లూమినర్స్ స్థానంలో 180 వాట్స్ లూమినర్స్‌ని బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, జనాభా దృష్ట్యా రాత్రి వేళల్లో కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించుటలో భాగంగా వీధి దీపాల సామర్థ్యాన్ని పెంచి, మెరుగైన కాంతివంతమైన రహదారులను అందించుటకు జిఎంసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దశల వారీగా నగరంలో ప్రధాన రహదారుల్లో కూడా వీధి దీపాల లూమినర్స్ కెపాసిటీ పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో బుధవారం అమెరికన్ సంస్థ ఎక్విటీ సొల్యూషన్స్ సికిందరాబాద్ బ్రాంచి వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాల నుంచి బీ.ఫార్మసీ/ఫార్మా.డి/ఎం.ఫార్మసీ విద్యార్థులు సుమారు 230మంది విద్యార్థులు హాజరయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎక్విటీ సొల్యూషన్స్ ప్రతినిధులు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ బి.సుబ్రహ్మణ్య శర్మ, హెచ్‌ఆర్‌డీ సీహెచ్ విజయకుమార్ పాల్గొని విద్యార్థులకు మెడికల్ స్క్రైబింగ్ ఉద్యోగం కోసం ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో ఎంపిక చేసిన వారికి మేనేజ్‌మెంట్ వారు 15రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు ఆయన చెప్పారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఓఎస్‌డీ డాక్టర్ పీ.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి దశవతార కల్యాణోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గోరంట్లలోని వెంకటేశ్వర స్వామి దశవతార కల్యాణ మహోత్సవములు ఈ నెల 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగునని దేవస్థాన సొసైటీ పాలకవర్గం అధ్యక్షులు గజవెల్లి వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శి మేడా సాంబశివరావులు తెలిపారు. బుధవారం గోరంట్ల అన్నపూర్ణనగర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు సుదర్శన హోమం, రాత్రి 7 గంటలకు స్వామి కళ్యాణం, 8.30 కు ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. జనవరి 2న స్వామి వారికి విశేష పుష్పాలంకరణ జరుగునని చెప్పారు. కళ్యాణంలో కూర్చునే దంపతులు రూ.5వేలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. పాలకవర్గం కోశాధికారి దేవరశెట్టి రామమోహన రావు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఆతుకూరి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ఉపకార్యదర్శులు చిటిప్రోలు లోకేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు యేచూరి వెంకయ్య, టి.సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరులా విద్యార్థుల రక్తదానం



విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం తమ కళాశాల విద్యార్థులు రక్తదానం చేసినట్లు విజ్ఞాన్ నిరులా మహిళ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పిరాధిక పేర్కొన్నారు. గుంటూరు, పలకలూరు రోడ్‌లోని కళాశాలలోని ఎస్ఎస్ఎస్ విభాగం తరఫున విద్యార్థులు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థకు రక్తదానం చేసి రక్తాన్ని అందించినట్లు తెలిపారు. ఎస్ఎస్ఎస్ విభాగం అధికారి భవాని పాల్గొన్నారు.

శ్మశానవాటికలకు భూమి కేటాయించండి
సీఎంను కోరిన డాక్టర్ ఎలమంచిలి



విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో బరియల్ గ్రౌండ్స్ కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు బాపట్ల జిల్లా చుండూరు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలిసిన ప్రవీణ్ పుష్పగుచ్ఛం అందజేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున, ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు దిశ బాలరాజు, ప్రధాన కార్యదర్శి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

వివా-వీవీఐటీ వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో జాతీయ స్థాయి యువజనోత్సవం వివా-వీవీఐటీ 2022-23 వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వీవీఐటీ కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ ప్రతిభింబించేలా కళాశాల ప్రాంగణం మొత్తం త్రివర్ణ పతాకాలు, ఇండియా గేట్, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి ఆకృతులతో తీర్చిదిద్దారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధుల ప్రతిరూపాలను ఏర్పాటు చేశారు. సాంస్కృతిక, సాంకేతిక, క్రీడా మూడు విభాగాల నుంచి 78 అంశాలలో పోటలు నిర్వహించగా వివిధ కళాశాలలకు చెందిన 4000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. తొలిరోజు ముగింపు కార్యక్రమంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు, మిట్టపల్లి విద్యాసంస్థల అధినేత ఎంవీ కోటేశ్వరరావు, వీవీఐటీ కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ఐయూసీఈ సభ్యులు దండు రామరాజు పాల్గొన్నారు. వీవీఐటీ కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసానికి యువజనోత్సవాలు దోహదపడతాయని తెలిపారు. ఎంవీ కోటేశ్వరరావు మాట్లాడుతూ నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో విద్యార్థి దశ కీలకమైందని, విద్యార్థులు కష్టపడటం ద్వారా మెరుగైన భవిష్యత్తును పొందగలుగుతారని అన్నారు. తొలిరోజు పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ వైవీఎస్ఎస్ఎస్వీ ప్రసాదరావు, డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ తైక్వాండో పోటీలకు ప్రియదర్శిని విద్యార్థి

విశాలాంధ్ర, తెనాలి : మంగళవారం బాపట్ల జిల్లా అద్దంకిలో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల తైక్వాండో పోటీలలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థి సమ్మెట దేవీశ్రీకర్ ప్రథమ స్థానంలో నిల్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు ఘనంగా సత్కరించి, అభినందించారు. కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి తమ సత్తాను చాటాలని అన్నారు. సమ్మెట దేవీశ్రీకర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ జనవరి 3వ నుండి 6వ తేదీ వరకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరగనున్న జాతీయస్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో మన కళాశాల విద్యార్థి ఎంపికవ్వడం గర్వకారణం అన్నారు. విజేత దేవీశ్రీకర్ మాట్లాడుతూ చిన్నతనం నుండి తనను తైక్వాండో క్రీడ నందు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, విద్యాభ్యాస సమయంలో ప్రియదర్శిని డిగ్రీ కళాశాల యాజమాన్యం, కోచ్ బట్టు నాగరాజులు అందించిన ప్రోత్సాహం మరిచిపోలేనని చెప్పాడు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ బొల్లిముంత శివరామకృష్ణ, విద్యార్థి తండ్రి బసవేశ్వరారవు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టాలి

విశాలాంధ్ర, తెనాలి : ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశంలో యస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టి దాన్ని చట్టం చేయాలని మాదిగ దండోరా ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ అన్నారు. బుధవారం తెనాలి తహశీల్దార్ కార్యాలయం ఎదురు ఏర్పాటు చేసిన మాదిగ దండోర వారి నిరసన దీక్షలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని చెప్పి 8 సం॥లు అయినా వర్గీకరణ చేయకుండా మోసం చేసిందని అదే బాటలో మిగతా పార్టీలు మోసం చేస్తున్నాయన్నారు. వెంటనే మాల మాదిగ రెల్లి కులాల కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఆదుకోవాలని వర్గీకరణకు సహకరించే పార్టీకి తమ మద్దతుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తోట చంటి, సొపాటి కిరణ్‌లు దీక్షాపరులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎ.శ్రీనివాస్, కె.లింకన్, ఎ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగంలో ఆత్మస్థైర్యం నింపుతున్న భూముల రీ సర్వే

విశాలాంధ్ర-వినుకొండ : నాటి బ్రిటిష్ పాలన అనంతరం నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వే కార్యక్రమం రైతాంగంలో ఎంతో ఆత్మస్థైర్యం కలుగ చేస్తున్నదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఎదుట భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భారీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎమ్మెస్‌కే బాషా అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ప్రసంగించారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ముప్పాళ్ళ బ్రాంచి, ముప్పాళ్ళ, పల్నాడు జిల్లా.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 29-12-2022, గురువారం, సా॥ 3.00 గం.ల నుండి 4.00 గం.ల మధ్య బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. నెం.	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	బరువు గ్రా॥లో	బకాయి రూ॥
1	5147950970	శ్రీ బండ్లమూడి బ్రహ్మయ్య డి.నెం. 1-87, గొల్లపాడు, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా.	29.00	76,478/-
2	3849392047		22.50	74,865/-

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు లను కాపీలను సమకూర్చవలెను.

తేది : 21-12-2022
ప్రదేశం : ముప్పాళ్ళ
అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మందడం బ్రాంచి, మందడం, గుంటూరు జిల్లా.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 29-12-2022, గురువారం, సా॥ 3.00 గం.ల నుండి 4.00 గం.ల మధ్య బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. నెం.	ఖాతా నెంబరు	పేరు / చిరునామా	బరువు గ్రా॥లో	బకాయి రూ॥
1	4055504448	శ్రీ పెద్దింటి నాగేశ్వరరావు, తండ్రి : పి. సాంబశివరావు, డి.నెం. 1-97, ఐనవోలు గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.	31.00	1,21,327/-
2	4055505146		83.00	3,33,653/-

షరతులు : 1) వేలంలో పాల్గొనువారు రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు లను కాపీలను సమకూర్చవలెను.

తేది : 20-12-2022
ప్రదేశం : మందడం
అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దోపిడీ ప్రభుత్వాన్ని తరిమి కొడదాం: శ్రావణ్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రాన్ని సైకోలా పాలిస్తూ నిలువు దోపిడి చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రభుత్వంపై విరుసుకు పద్దారు. ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన ఫిరంగిపురం విజ్ఞానపురంలో కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ అసమర్ధతను పాలనను ప్రతి నాయకుడు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పరాజయం తప్పదని వ్యాఖ్యనించారు. అనంతరం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రావణకుమార్ నాయకులు కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ చేసి అందరికి పంపిణీ చేశారు. యేసుక్రీస్తు భోధనలు అందరికి ఆచరణీయమని, మానవాళికి ప్రేమ,దయ, కరుణ, పంచిన మహానీయుడని శ్రావణకుమార్ తెలిపారు. కుల,మత,వర్గ విబేధం లేకుండా సేవా భావంతో మెలగడమే క్రైస్తవ ముఖ్య ఉద్దేశ్యమని యేసు క్రీస్తు చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. రాజా మాష్టార్, మండవ నర్సింహారావు, అప్పారావు, సతీష్, సంపతి నాగేశ్వరావు, అప్పయ్య, కొసన నాగరాజు, పున్నారెడ్డి, పచ్చల రత్నరాజు, పుల్లగూర సీతారామరాజు, కటికల రాము, కోటా శేషు, హనుమంతరావు, తెనాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు... విప్లవాత్మక మార్పు

విశాలాంధ్ర-నరసరావుపేట: దేశంలోనే తొలిసారిగా ఎనిమిదో తరగతి పిల్లలకు అన్ని పాఠ్యాంశాలతో కూడిన ట్యాబులు అందజేయడం విప్లవాత్మకమైన చర్య అని అంతేకాకుండా వినడం, చూడడం ద్వారా పాఠ్యాంశాలపై పట్టు ఏర్పడుతుందని భావంతో రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబులు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనిమిదవ తరగతి పిల్లలందరికీ ట్యాబులు అందజేయడంలో గల విషయాన్ని ఆలోచించుకోవాలని సూచించారు. క్లాస్ రూములలో పాఠ్యాంశాల బోధనను, ట్యాబులలోని పాఠ్యాంశాలను ఒకదానికొకటి కనెక్ట్ చేసుకుని చదువుకోవాలన్నారు. ట్యాబులను కేవలం చదువుకు సంబంధించిన వినియోగానికి మాత్రమే ఉంచారని ఏ ఇతర అవకతవకులు చేసి ఉపయోగించినట్లయితే ఆ విషయాలు వెంటనే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చేరుతాయని ఆయా పిల్లల ట్యాబులను సీజ్ చేసి వారి తల్లిదండ్రులకు వివరాలు అందరి ముందు తెలియజేయడం జరుగుతుందన్నారు. తొలి విడతగా జిల్లాకు 5040 ట్యాబులు అందాయని వాటిని మండలానికి 180 చొప్పున అందజేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమం అనంతరం జొన్నలగడ్డ, కాకాని తదితర ప్రాంతాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, డిఆర్డిఏ పిడి బాలు నాయక్, చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అబ్దుల్ హనీఫ్, ఇవి స్వామి, స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ డైరెక్టర్ సుజాత పాల్, నరసరావుపేట ఎంపీపీ శ్రీనివాస్, జడ్పిటిసి చిట్టిబాబు, బీసీ వెల్ఫేర్ కమిషన్ మెంబర్ శివ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని చుండూరు మండలంలోని యడ్లపల్లి గ్రామంలోని శ్రీ ఆలపాటి వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేసే కార్యక్రమానికి సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో గుంటూరు రేంజ్ డీఐజీ సీఎం త్రివిక్రమ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా సభా ప్రాంగణం, కాన్వాయ్ ప్రయాణించు మార్గం, హెలిపాడ్, పార్కింగ్ ఏరియాల వద్ద ఏర్పాటుచేసిన బందోబస్తు మార్గమధ్యంలో, సభావేదిక, గ్యాలరీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌ను, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేశారు. హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌కు డీఐజీత్రివిక్రమవర్మ, ఎస్పీ వకుల్‌జిందాల్‌లు పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి పర్యటన ముగిసిన అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చూసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందిని అభినందించారు.

మానవత్వాన్ని చాటుకున్న సీఎం

విశాలాంధ్ర - బాపట్ల : మోదుకూరు గ్రామానికి చెందిన గుండ్రెడ్డి వెంకటరెడ్డి తన కుమారుడు, కుమార్తె పుట్టుకతోనే మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, ఆరు ఎకరాల భూమిని సాగుచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నట్లు చుండూరు మండలంలో ట్యాబ్‌ల పంపిణీ అనంతరం తిరుగు ప్రయాణంలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్ళారు. ఐదు ఎకరాలకు మించి భూమి ఉంటే ఫించన్ రాదనే నిబంధన ఉండడంతో వారికి ఆ విషయం తెలిపిన సీఎం ఆ కుటుంబానికి తక్షణమే ఆర్థిక సాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వలివేరు గ్రామానికి చెందిన కూచిపూడి విద్యాసాగర్ భవనం నిర్మిస్తూ ప్రమాదవశాత్తూ మూడంతస్తుల నుండి కిందపడి దివ్యాంగుడినై, కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నట్లు సీఎంకి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి విద్యాసాగర్ కుటుంబానికి కూడా తక్షణమే ఆర్థిక సాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాలతో వెంటనే ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున ముగ్గురు దివ్యాంగులకు చెక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్ కె. విజయకృష్ణన్. సీఎం స్పందనతో బాధిత కుటుంబాలు సంతోషాన్ని వ్యక్తం చేశాయి.

పర్యావరణహితుడు... 'మొక్క'వోని అభిమానం

విశాలాంధ్ర-రెంటచింతల: మనిషికి జన్మనిచ్చేది తల్లి అయితే మరుజన్మను ప్రసాదించేది స్వచ్ఛమైన గాలి. పర్యావరణ కాలుష్యంతో జీవన ప్రామాణికం తగ్గుతున్న క్రమంలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు పెంచాలని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో వైయస్ జగన్ రాజకీయ అభిమాని అయిన శ్యామల రవి కిషోర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రెంటచింతలలో బుధ వారం 8,000 జామ, కొబ్బరి, సీతాఫలం మొక్కలను తూర్పుగోదావరి జిల్లా కడియం నుంచి తెప్పించి మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేసి జగన్ పట్ల తనకున్న మొక్కవోని అభిమానాన్ని చాటుకుని కార్యసాధకుడయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలుష్య ప్రపంచాన్ని కాపాడుకోవడానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా పేర్కొంటూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. రవి కిషోర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

సౌత్ ఇండియన్ బ్యాంక్
Experience Next Generation Banking

గుంటూరు బ్రాంచి, డోర్ నెం.4-1-1, గాయత్రి ప్లాజా, కొరిటిపాడు మెయిన్‌రోడ్, గుంటూరు. ఫోన్ : 0863-2245655 ఇ-మెయిల్ : br0378@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖావుంచిన బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా అధీకృత అధికారి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణములు బుణగ్రహీతలకు ఎన్ని నోటీసులు జారీచేసినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. రుణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలను **ది.26-12-2022, సోమవారం ఉదయం 11-00 గం॥ల నుండి మధ్యాహ్నం 1-00 గం॥ వరకు** మా బ్రాంచి ఆవరణలో ఆన్‌లైన్ వేలం ద్వారా "ఎక్కడ ఏమి ఉన్నదో అక్కడ అది" "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" "ప్రశ్నించుటకు వీలులేని" అను ప్రాతిపదికన & https://egold.auctiontiger.net ద్వారా నిర్వహించబడును.

గోల్డ్‌లోన్ నెం.	ఖాతాదారుని పేరు
0378653000028009, 0378653000028010	చేబ్రోలు రాజేష్, తండ్రి రామకోటయ్య

మరింత సమాచారం కొరకు ఆక్షన్ టైగర్ 6359575981/9023724780 ను సంప్రదించగలరు.
మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

జననేత మన జగనన్న...

విశాలాంధ్ర - నిజాంపట్నం : సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన జననేత మన జగనన్న అని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలను బుధవారం నిజాంపట్నం జెడ్పీ హై స్కూల్లో విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి విద్యార్థులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేసి వారు మాట్లాడారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సీఎం వైఎస్ జగన్ విద్యారంగంలో పలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని చెప్పారు.దానిలో భాగంగా నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి అన్ని సౌకర్యాలను సమకూర్చారన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం బోధన, లాప్టాప్ లు పంపిణీ ద్వారా 24/7 మెరుగైన విద్యను నేర్చుకోవడానికి వీలు కల్పించాలని చెప్పారు.అనంతరం నిజాంపట్నం ప్రభుత్వవైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, వైస్ సర్పంచ్ మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మోపిదేవి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఉన్నవ చంటి, బోట్ యూనియన్ ప్రెసిడెంట్ కన్నా శ్రీనివాసరావు, హై స్కూల్ చైర్మన్ పి.శ్రీకాంత్, నర్రా నాగేశ్వరరావు, బాబ్జి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీఎం స్కూల్‌లో 'సెమీ క్రిస్మస్' వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొరిటిపాడులోని ఆర్‌సీఎం యూపీ స్కూల్‌లో కరస్పాండెంట్ ఇ.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో 'సెమీ క్రిస్మస్ వేడుకలు, ముందస్తు నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ వేడుకలకు కృష్ణ, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిధిగా పాల్గొని వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్దుల మధ్య లక్ష్మణరావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడు ప్రభువైన ఏసుక్రీస్తు అని, ఆయన పుట్టుక సమస్త మానవాళికి రక్షణ అని అన్నారు. ఈ వేడుకల్లో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభవంతుల విభాగం వారి సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి,. ప్రత్యేక ప్రార్థనలు చేసి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. అనంతరం దివ్యంగులతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపి, అన్నదానం ఏర్పాటు చేసి దుప్పట్లు పంపిణీ చేసారు. అనంతరం నారా బ్రహ్మణీ జన్మదినం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ మహిళా నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ అధ్యక్షులు డేగల ప్రభాకర్, కసుకుర్తి హనుమంతరావు, కనకాచారి, వెలుగు శివప్రసాద్, సాయి, సునీల్, దామచర్ల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు వేములపల్లి బుజ్జి, ఈరంటి వరప్రసాద్, మానం పద్మశ్రీ, నుకావరపు బాలాజీ, దాసరి జ్యోతి పాల్గొన్నారు.

శాంతి సంతోషాలకు చిహ్నం...

విశాలాంధ్ర-శావల్యాపురం: శాంతి సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ అని ప్రధానోపాధ్యాయులు పులిపాటి శ్రీనివాసరావు అన్నారు. క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షమా గుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖ శాంతులతో ఉండుందన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK JAANI** (Old Name), S/o. **SHAIK AMEER**, R/o. D.No. 19-14-40, Indira Priyadarsini Colony 6th Lane, Sangadigunta, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **SHAIK MAHABOOB JANI**. Hereafter my name is known as **SHAIK MAHABOOB JANI**.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, కొరిటెపాడు, నాయుడుపేట 1వ లైను, ఎల్‌ఐసి ఆఫీసు ఎదురు, డోరు నెం.4-13-50/1రు కాపురస్తులు **పల్లెబోయిన శరత్‌బాబు గారి కుమార్తె పల్లెబోయిన ఉషశ్రీ (సెల్ : 9742483317)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **G1648260** ఒరిజినల్‌ను **ది.02-12-2022**న శంకర్ విలాస్ నుండి నా ఇంటికి ఆటోలో వెళ్ళచుండగా మార్గమధ్యలో ఎక్కడో జారిపడిపోయి నది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయుగలరు.

27న ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిజాంపట్నం జెడ్పీ హై స్కూల్లో మోడల్ ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు నిజాంపట్నం ఎస్టీయూ అధ్యక్షులు రేవు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకట సుబ్బారావు తెలిపారు.బుధవారం వారు మాట్లాడుతూ మారిన సిలబస్ ను అనుసరించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడల్ ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ పరీక్ష కేవలం ఇంగ్లీష్ లో మాత్రమే ఉంటుందని ఉత్సాహవంతులైన విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పాడ్, బ్లాక్ పాయింట్ పెన్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని చెప్పారు.పరీక్ష రాసే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్ష రాయదలుచుకున్న ఉత్సాహవంతులైన విద్యార్థులు రేవు వెంకటేశ్వరరావు సెల్ 9849846083, వెంకట సుబ్బారావు సెల్ 8466858723 నంబర్లకు ఫోన్ చేసి తన పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

జగన్ పాలనలో అప్పులు, ఆత్మహత్యలు: తూనుగుంట్ల

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఆంధ్ర ప్రదేశ్‌ను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చివేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుచూ పెట్టుబడులు, పరిశ్రమలు తెచ్చి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచకుండా ప్రభుత్వం అప్పులతో రాష్ట్ర ప్రజలను సర్వ నాశనం చేస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. అంతే కాక ఆత్మహత్యలు, దాడులతో అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. పెండింగ్ బిల్లులు దాఖలా సుమారు 8.71 లక్షల కోట్లు అప్పును ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 21,575 మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంట్ లో మంత్రి ప్రకటించటం దారుణమని అన్నారు. ప్రజలలో మార్పు రావాలని, భవిష్యత్ లో రాష్ట్రాన్ని తీర్చిదిద్దగల పార్టీని ఎన్నుకోవాలని సాయిబాబా ప్రజలను కోరారు.

రాష్ట్ర రూపురేఖలు మార్చిన ఘనత జగన్‌దే

విశాలాంధ్ర-అమరావతి : దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోని సమస్యలను మూడేళ్లలో తీర్చి.. రాష్ట్రం రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డిదేనని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా అమరావతి శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు బైలా సోమినాయుడు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు 4,59,464 మంది విద్యార్థులకు, 59176 మంది టీచర్లకు మొత్తం 5,18,749 ట్యాబ్‌లు పంపిణీ చేసినట్టు చెప్పారు. ట్యాబ్‌ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1466 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో మొత్తం 2372 ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలు వినియోగించుకొని.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. బైలా సోమినాయుడు మాట్లాడుతూ సీఎం జగన్ బాటలో నడుస్తూ.. పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నంబూరు శంకరరావు గెలుపు ఖాయమని చెప్పారు.

ప్రతిభావంతులకు ఉపకారవేతనాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ విశ్వవిద్యాలయం శాస్త్ర, సాంకేతిక, సాంకేతిక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 100 శాతం వరకు ఉపకార వేతనాలను అందిస్తామని విశ్వవిద్యాలయ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశోధనారంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా విశ్వవిద్యాలయం ఈ ప్రోత్సాహక ఉపకార వేతనాలను అందిస్తోందని అన్నారు. 19 మంది విద్యార్థులు వంద శాతం అందుకున్నారని తెలిపారు. పీజీ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావులు బుధవారం అందచేశారు. మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులందరిని విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొ. వీసీ డాక్టర్ ఎన్.వెంకరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీశ్ తదితరులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ Union Bank
స్ట్రెస్ట్ ఎసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్, 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ భవనం, సుల్తాన్ బజార్, కోటి, హైదరాబాద్-500095, ఫోన్: 040-24683303, 24683316

రుణగ్రహీతకు విక్రయం గురించి తెలియపరుస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 6(2) / 8(6)}

టు : రుణగ్రహీత(లు)/తనఖాదారు/హామీదారు: ఎం/ఎస్ ట్రాన్స్‌ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్., ప్లాట్ నం.201,202ఎ&202బి, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్, హైదరాబాద్-50008 1. శ్రీ రాయపాటి జగదీష్, తండ్రి రాయపాటి గోపాల కృష్ణ, కెఎల్‌పి స్కూల్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు-522006. ఎం/ఎస్ ట్రాన్స్‌ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్ యొక్క లిక్విడేటర్ డా. గోవిందరాజుల వెంకట నరసింహారావు, సి/ఓ. రీస్ట్రక్చరింగ్ ఎల్ఎల్‌పి, ది స్కైవ్యూ 10, 18వ అంతస్తు, "జోన్ ఎ", సర్వే నెం.83/1, రాయదుర్గం, హైదరాబాద్-500032, ఇండియా. శ్రీ రాయపాటి జీవన్, తండ్రి రాయపాటి గోపాలకృష్ణ, 4-20-14/1, కెఎల్‌పి స్కూల్ రోడ్, రింగ్ రోడ్, సిద్ధార్థ నగర్, పట్టాభిపురం, గుంటూరు-522006. రాయపాటి రంగారావు (హామీదారు మరియు శ్రీమతి లీలాకుమారి చట్టబద్ధవారసులు) తండ్రి రాయపాటి సాంబశివ రావు, సర్వే నెం.301, 302 & 303, టిఎస్.నెం.1, బ్లాక్ నెం.1., వార్డ్ నెం.2, కొత్త వార్డు నెం.3, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు-522006. శ్రీమతి లక్ష్మి (శ్రీమతి లీలాకుమారి చట్టబద్ధవారసురాలు) తండ్రి రాయపాటి సాంబశివ రావు, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. శ్రీమతి సీహెచ్ వాణి, భర్త సీహెచ్.శ్రీధర్, 8-2-684/2, ఫ్లాట్ నెం 106, రాక్ లెవల్ అప్ట్స్, గులోమ్బర్ అవెన్యూ, రోడ్ నెం 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500033. శ్రీమతి దేవికా రాణి (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టబద్ధ వారసురాలు), తండ్రి రాయపాటి సాంబశివ రావు, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళినగర్, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి విజయ్ (ఎలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి శ్రీ జగన్మోహన్‌రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండల్‌పేట, గుంటూరు-522006. శ్రీ నారయ్య చౌదరి తండ్రి లేటు వీరయ్య చౌదరి, 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి సంజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు), తండ్రి శ్రీ జగన్మోహన్ రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండల్ పేట, గుంటూరు-522006. శ్రీ యలమంచిలి అజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు యొక్క చట్టబద్ధ వారసుడు) తండ్రి శ్రీ జగన్మోహన్ రావు యలమంచిలి (లేటు), డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండల్‌పేట, గుంటూరు-522006.

డియర్ సర్/మేడమ్,

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 కింద హామీగా పెట్టిన స్థిర ఆస్తుల యొక్క 30రోజుల విక్రయ నోటీసు.

మీనుండి బాకీ మొత్తం రాబట్టుటకు సెక్షన్ 13 (2) కింద షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి-1& ఆస్తి-3 కి సంబంధించి తేదీ: 01.01.2016న మరియు షెడ్యూలులో పేర్కొన్న ఆస్తి-2కి సంబంధించి 02.12.2019న డిమాండ్ నోటీసు ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) ద్వారా డిమాండ్ చేసినప్పటికీ బకాయి మొత్తాన్ని చెల్లించటంలో మీరు విఫలమైనారు.

[illegible]

ఆస్తుల షెడ్యూలు

1. [illegible]
రిజర్వు ధర: రూ. 14,91,00,000/- [illegible]
2. [illegible]
రిజర్వు ధర: రూ. 9,39,00,000/- [illegible]
3. [illegible]
రిజర్వు ధర: రూ. 6,73,00,000/- [illegible]

తేదీ: 19.12.2022
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డ్రగ్స్ నియంత్రణలో ఫలితాలు నిల్

లోక్‌సభలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-గుంటూరు : భారత దేశంతో పాటుగా, ఇతర దేశాల్లో కూడా డ్రగ్స్ నియంత్రణలో అనుసరిస్తున్న శిక్షలు, విధానాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయని, విధానాల్లో మార్పు రావాల్సిన అంశాల్ని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్‌సభలో పేర్కొన్నారు. బుధవారం జరిగిన లోక్‌సభలో రూల్ 193 కింద డ్రగ్స్ నియంత్రణపై మాట్లాడారు. డ్రగ్స్‌ను నియంత్రించడంలో దూకుడుగా వెళ్లే ముందు ఇతర దేశాలలో డ్రగ్స్‌పై యుద్ధం ఎలా జరుగుతుందో గుర్తుంచుకోవడం ముఖ్యమని అన్నారు. ఫిలిప్పీన్స్ గత 6-7 సంవత్సరాలుగా డ్రగ్స్‌పై నియంత్రణను గట్టిగా అమలు చేసిందని.. ఇది డ్రగ్స్ కేసుల సంఖ్యను తగ్గించటం కంటే.. వందలాది హత్యలకు దారితీసిందని చెప్పారు. హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదిక ప్రకారం 12 వేల మందికి పైగా ఫిలిప్పినులు తమ ప్రాణాలను కోల్పోయారు, వారిలో కనీసం 2,555 మంది హత్యలు ఫిలిప్పీన్స్ నేషనల్ పోలీసులకు ఆపాదించబడ్డాయని పేర్కొన్నారు. అమెరికా గత 40 సంవత్సరాలుగా మాదకద్రవ్యాలపై యుద్ధం చేస్తోందని, ఇందులో అమలు చేసే శిక్షలు బెడిసికొట్టాయని, గత 30 ఏళ్లలో డ్రగ్స్‌పై యుద్ధం కారణంగా మరణాలు రూ.10 వేల నుంచి రూ.40 వేలు పెరిగాయని, 1980-2020 మధ్యలో అరెస్టులు రూ.15 వేల నుంచి రూ.15 లక్షలకు పెరిగాయని వివరించారు. భారతదేశంలో కూడా శిక్షలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) కింద దాదాపు 60 వేల కేసులు నమోదయ్యాయని చెప్పారు. దేశవ్యాప్తంగా డీ-అడిక్షన్ సెంటర్లు అందుబాటులో లేకపోవడాన్ని ఆయన ఎత్తిచూపారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.5 కోట్ల 15 డీ అడిక్షన్ సెంటర్లను సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించారని... దేశవ్యాప్తంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించాలని కోరారు. నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ తగ్గింపు(ఎన్‌ఏపీడీడీఆర్) కింద బడ్జెట్ వినియోగం చాలా దారుణంగా ఉందని.. రూ.200 కోట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు రూ.40 కోట్లు మాత్రమే వినియోగించారని తెలిపారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులో గ్రామ ఉప సర్పంచ్ బూర్లె రాంప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదే విదంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. రామకోటేశ్వరరావు, వైద్యులు డియల్. పద్మజ, ఎ. శ్రీనివాసరావు, సిహెచ్‌ఓ డి. మాతయ్య, సూపర్‌వైజర్లు ప్రసన్నబాబు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల శ్మశాన వాటిక స్థలాలు గుర్తించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గ్రామాలలో ఎస్సీల శ్మశాన వాటికల కొరకు స్థలాలు గుర్తించాలని, గుర్తించిన స్థలాలను పంచాయితీ సెక్రెటరీలకు అప్పగించి రెవెన్యూ రికార్డులలో అప్ డేట్ చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి అదనపు సెక్రెటరీ ముత్యాల రాజు జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం సచివాలయం నుండి ముఖ్యమంత్రి అదనపు సెక్రెటరీ జిల్లా కలెక్టర్లతో అసైన్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ లాండ్, గ్రామాలలో ఎస్సీల శ్మశాన వాటికలకు స్థలాల సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అదనపు సెక్రెటరీ ముత్యాల రాజు మాట్లాడుతూ అగ్రికల్చర్ లాండ్, శ్మశాన వాటికల కోసం ప్రభుత్వ భూమిని గుర్తించాలని, తహశీల్దార్లు ఇచ్చే రిపోర్ట్స్ కాకుండా జిల్లా కలెక్టర్లు స్వయంగా వెళ్ళి పరిశీలించాలన్నారు. ఎస్సీల శ్మశాన వాటికలకు భూమి గ్రామాలకు సమీపంలోనే ఉండవలసిన అవసరం లేదని, కొద్ది దూరం అయినా స్థలం సేకరించాలన్నారు. గుర్తించిన భూమిని పంచాయితీ సెక్రెటరీలకు అప్పగించి రెవెన్యూ రికార్డులలో అప్ డేట్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కాలక్టరేట్ లోని వీసీ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, డీఆర్వో చంద్ర శేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర-దుర్గి: క్రీస్తు మార్గం, బోధనలు అనుసరణీయమని మాచర్ల విద్యుత్ సబ్ డివిజన్ ఇ.ఇ.జె.హరిబాబు పేర్కొన్నారు. స్థానిక సబ్ స్టేషన్‌లో బుధవారం ఎలక్ట్రికల్ ఎఇ మేకతోటి రాంబాబు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవుల పాపాలను పరి రక్షించడానికి భూమిపై దైవ కుమారుడైన ఏసుక్రీస్తు జననమే క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల డీఇఇ ఎ.రామయ్య, పిడుగురాళ్ల ఎడీ ఎం.బాబునాయక్, కారంపూడి, రెంటచింతల, దాచేపల్లి రూరల్ ఎఇలు కోటేశ్వరరావు, మస్తాన్ వలి, భగవాన్ నాయక్, పాస్టర్ రంజిత్ కుమార్, అంతోనీబాల, సందీప్ రెడ్డి, చిన్నబాల, ఎస్ఎల్ఐ వి.వెంకటేశ్వరరావు, ఎల్ఐ బ్రహ్మచారి, శ్రీనివాసచారి, లైన్ మెన్ జి.గోపాల్, ఎఎల్ఎం శివ, రాజు, అంతోనీరెడ్డి, బర్మానాయక్, వెంకయ్య, జానీ, శ్రీను పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర, తెనాలి : మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక 15వ వార్డు కార్యాలయం నందు ముఖ్యమంత్రి జననేత జగనన్న జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించి 100 మంది మహిళలకి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను శ్రీనివాసరావు (పసి), మామిడిబత్తుల సుబ్రహ్మణ్యం, హరిదాసు గౌరీశంకర్, సాయిబాబా మాస్టారు, మన్నవ ప్రభాకర్, మేడేపల్లి ప్రభాకర్, మామిడాల సుమన్, మన్నెం శ్రీనివాసరావు, షరీఫా కాజా, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ 50వ పుట్టినరోజు సందర్భంగా తెనాలి వైసిపి పార్టీ ఆఫీసులో తెనాలి వైసిపి సోషల్ మీడియా వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారి సహకారంతో అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి, తెనాలి బ్రాంచ్ ఛైర్మన్ భానుమతి, ట్రెజరి నాళం శ్రీమన్నారాయణ, మెంబర్లు కుర్రా శ్రీను, కె.లీలాకుమార్, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ నీలి అజయ్‌కుమార్, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వాడవాడలా జగన్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక బొద్రాయిసెంటర్లో గల శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయ సమీపంలో పిజెబిఆర్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ పడాల శివారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు కల్లి మస్తాన్ రెడ్డి, పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. అదే విధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. స్థానిక గ్రామ సచివాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొన్న విఆర్‌ఓ పడాల సుబ్బారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గెల్లి చినకోటిరెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలో అన్ని గ్రామ సచివాలయాలలో జన్మదిన వేడుకలు జరిగాయి. జన్మదిన వేడుకలలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎంపిపి గడ్డం బాలనాగమ్మ, వైసిపి మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, వైసిపి మండల నాయకులు గడ్డం వెంకట్రావు, బత్తుల రామకృష్ణ, అన్నెం పున్నారెడ్డి, గానుగపంట ఉత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పెదకూరపాడు పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముగ్గురు రాజుల దేవాలయ విచారణ గురువు ఫాదర్ పుట్టి సుందరరాజు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు బోధించారు. అనంతరం క్రీస్తు జనన గురించి విద్యార్థులు నాటిక ప్రదర్శన చేశారు. సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ అగతా, ప్రధానోపాధ్యాయురాలు వేళంగిణి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన జీజీహెచ్ వైద్యులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోడ్డు ప్రమాదంలో గాయపడి..తన వాళ్ళు అందుబాటులో లేకపోయినా..ఒంటరి వాడైనా రోగికి వైద్యం అందించి స్వగ్రామానికి పంపించి మానవత్వం చాటుకున్నారు గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి వైద్యులు. మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన సూరజ్ గులాబ్ సింగ్ ఈ నెల 12వ తేదీన రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదంలో గాయపడి విలవిలలాడిపోతున్న వ్యక్తిని స్థానికులు 108 సహాయంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అత్యవసర విభాగంలో వైద్య పరీక్షలు చేసి రోగిని ఎముకలు కీళ్ల విభాగనికి పంపించారు. ఎముకలు కీళ్ళ విభాగం రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ దాసరి వెంకటేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి.సింధూర, డాక్టర్ రవి, డాక్టర్ సుస్మితలు రోగికి శస్త్ర చికిత్స చేసి విరిగిన ఎముకను సాధారణ స్థాయికి తీసుకొచ్చారు. ఇప్పుడు ఆ రోగి మాములుగా నడుస్తుండటంతో తన సొంతూరు వెళ్లేందుకు సిద్ధమాయ్యడు. దీంతో వైద్యులు బుధవారం డిశ్చార్జ్ చేశారు. రోగి ఆసుపత్రికి వచ్చినప్పుడు ఒంటరిగా వచ్చాడు. రాష్ట్రం కాని రాష్ట్రం...మాట్లాదాలన్నా బాషా తెలియక ఇబ్బందిపడిన పరిస్థితుల్లో ఆసుపత్రి వైద్యులు మానవత్వం చాటారు. రోగికి వైద్యం చేయడమే కాకుండా సొంత ఊరు వెళ్లేందుకు రవాణా ఖర్చుల కింద వైద్యులు ఆర్థిక సహాయం రైలు టికెట్ ఇచ్చి గమ్యానికి పంపించారు. రోగికి చేసిన సాయంపై పలువురు ప్రశంసించారు. ఈ నెల 12న చేరిన రోగికి అన్ని విధాలా వైద్య పరీక్షలు చేసి యధాస్థితికి తీసుకొచ్చారని డాక్టర్ సింధూర తెలిపారు. వైద్యం అందించడమే కాకుండా మానవత్వం కూడా చాటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంటనే స్థానికుల సాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరానని రోగి గులాబ్ సింగ్ అన్నారు. ఆసుపత్రి వైద్యులు అన్ని విధాలా ఆదుకుని ప్రాణం పోశారని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేసిన సాయాన్ని ఎన్నడూ మరువలేనని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ తులశమ్మ, శామీనా బేగం పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు వయోపరిమితి పెంచాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలకు వయోపరిమితి పెంచాలని కోరుతూ బుధవారం స్థానిక బ్రాడిపేటలోని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయం వద్ద యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా వయోపరిమితి పెంపు గురించి తీపి కబురు చెప్పాలని కోరుతూ ముఖ్య మంత్రి చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలపటం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వినతిపట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి సరైనది కాదన్నారు. వారు అడుగుతున్న వయోపరిమితి వల్ల రాష్ట్ర ఖజానాకు ఎటువంటి భారం లేదన్నారు. గత 15 రోజుల నుండి అనేక రూపాల్లో ఆందోళన నిర్వహిస్తున్న కనీసం స్పందించక పోవడం సరికాదన్నారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ ప్రకటించారు తప్ప, యువకులుగా వున్న వారికి మాత్రం వయోపరిమితి పెంచమంటే అరెస్టులు, నిర్బంధాలు విధించడం సరికాదన్నారు. ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.వలి మాట్లాడుతూ వయోపరిమితి పెంచమని కోరుతూ అభ్యర్థులు అనేక రూపాలలో ఇప్పటికీ ఆందోళన చేసిన, ఎమ్.ఎల్.ఎలకు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా కూడా ప్రభుత్వం స్పదించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.చైతన్య, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.కిరణ్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు కె.సాయికుమార్, నగర కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లు పెంచండి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-మాచర్ల: పోలీస్ ఉద్యోగాలకై దరఖాస్తు దారుల వయోపరిమితి కాలాన్ని మరో ఐదేళ్లు పెంచేలా నిర్ణయం తీసుకోవాలని ఏఐవైఎఫ్ మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి నర్రా రంగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రంగస్వామి మాట్లాడుతూ వేలకు వేలు ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరి అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణం అన్నారు. ఐదు సంవత్సరాలుగా పోలీస్ శాఖలో నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో అనేకమంది నిరుద్యోగులు అనర్హులయ్యారని, దీంతో దాదాపు 2లక్షల మంది నిరుద్యోగులు నష్టపోతున్నారని, వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా ఐదు సంవత్సరాలు వయోపరిమితి పెంచాలని ఆయన కోరారు. అలాగే పరీక్షలకు 90 రోజుల కాలవ్యవధి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటేశ్వర్లు, గూదూరి రంగయ్య, మాచర్ల మరియదాసు,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రశంసనీయం : మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినోత్సవ పురస్కరించుకొని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 702 మంది రక్తదానం చేశారని రక్తదానం ప్రశంసనీయమని, వారి సేవలు అభినందినీయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలను ప్రశంసించారు. రక్తదాతలకు కార్యక్రమ నిర్వహకులకు, వాలంటీర్లకు ధృవీకరణ పత్రాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించేందుకు కృషి చేస్తున్నానన్నారు. రక్తదానం చాలా ముఖ్యమైనదని ఎంతోమందికి ప్రాణదానం చేసే కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేశారని అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు హనుమాన్ రెడ్డి , మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు తదితరులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఉమెన్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.గీతా హసంతి, మున్సిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు, గజ్జల నాగభూషణ్ రెడ్డి, తాడిశెట్టి మురళీ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, మండల కన్వీనర్‌లు రాయపాటి పురుషోత్తమరావు, భవనం రాఘవరెడ్డి, ఏపూరి శ్రీనివాస్, రైతు సలహా మండలి సభ్యులు కళ్ల విజయభాస్కర్ రెడ్డి, ఏంజెర్ లింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి,మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటరావు, తదితరులున్నారు

ఇబ్రహీంను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలో ప్రజలందరూ చూస్తుండగా బైక్‌పై వెళ్తున్న ఇబ్రహీంను అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని అన్నారు. పల్నాడు జిల్లాలో లాండ్ ఆర్డర్ పూర్తిగా అదుపుతప్పిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారిందని, సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు, దాడులు చేస్తున్నారని అన్నారు. మాచర్ల సంఘటనను, ఇబ్రహీం హత్య సంఘటనను సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టర్ ఎస్తేరు సునీల మాట్లాడుతూ ప్రేమ, క్షమ, దయాగుణంలకు చిహ్నం క్రిస్మస్ అని అన్నారు. సమస్త మానవాళికి మంచిని పెంచుతూ క్రమార్హ హృదయాలను కలిగిఉంటూ, సాటి మనుషుల పట్ల ప్రేమను కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అన్నారు. ప్రతిఒక్కరూ ఈ సుగుణాలను కలిగిఉండి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అహల్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 'సెమీ క్రిస్మస్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అహల్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో..డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేట నందు ఉన్న అహల్య హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'సెమీ క్రిస్మస్' వేడుకలను మాజీ మంత్రి శనక్కాయల అరుణ, డాక్టర్ గౌరీ శంకర్, కృష్ణారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.అగస్టన్ జెకర్యా ఫాదర్ క్రిస్మస్ పాటలు అలపించారు. అలాగే జీసస్ బోధనలు, జీసస్ పుట్టుక గురించి వివరించారు. డాక్టర్ రాజకుమారి, డాక్టర్ ప్రియాంక, అహల్య హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

జీడీసీసీ బ్యాంక్‌లో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బ్రాడీపేటలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిపాలనా కార్యాలయంలో ఆ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి లాలుపురం రాము ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ పంచిపెట్టారు.

ఘనంగా బులియన్ మర్చంట్ అధ్యక్షుడి జన్మదినం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పల్నాడు జిల్లా బులియన్ మర్చంట్ అధ్యక్షుడు ఆతుకూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవ సందర్భంగా వారి స్వగృహంలో, వారి దుకాణంలో కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ముందుగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. ఆతుకూరి నాగేశ్వరరావును సత్కరించి అభినందనలు తెలిపిన వారిలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, ముప్పాళ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు కలుముల సైదా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు చిన్నబొయిన వెంకట రాఘవ, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, హాస్పటల్ కమిటీ మాజీ డైరెక్టర్ రాంబో బుడే, పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి షేక్ మాదల ఖాసీం, షేక్ నాగులు, షేక్ షరీఫ్, ఎం.వెంకటేష్, కాకుమాను సైదయ్య, బండారు నాగరాజు, షేక్ మౌలాలి, బ్రహ్మం, ఆతుకూరి మిత్ర బృందం పాల్గొన్నారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, భారీ కేక్‌ని కట్ చేశారు. 8వ వార్డులోని వై.యస్.ఆర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ప్రారంభించారు. 10వ వార్డులోని బీసీ హాస్టల్‌లో నాయిబ్రహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుప్పట్లు , పండ్లు పంపిణీ చేశారు. కళామందిర్ సెంటర్‌లో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ని కట్ చేసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించారు.

సొలసలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-యడ్లపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని సొలస గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ ఎంపీపీ మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ భవనంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పల్నాడు బ్లడ్ బ్యాంక్ వారు 32 మంది రక్త సేకరణ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు పాలూరి శ్రీనివాసరావు, నాయకులు ఏరుగూటి వేణుగోపాల్ రెడ్డి, మద్దూరి సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,కోటిరెడ్డి, బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ కుర్ర జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో వాలీబాల్ ఆటలో లింగారావు పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలైన విద్యార్థులు బోరుగడ్డ ప్రసాద్, బోరుగడ్డ సుమంత్, షేక్ జాన్, షేక్ షరీఫ్, షేక్ మహమ్మద్ జానీ, ఎండ్రపాట అఖిల్, బాలతోటి విక్రమ్, తమ్మిశెట్టి త్రినేత్ర, షేక్ సుభాని, పిఈటి ఎం మేరీ సౌరీలను పాఠశాల హెచ్ఎం వెంకట్రెడ్డి తదితరులు అభినందించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చేతుల మీదగా కప్పు, 5 వేల రూపాయలు నగదు బహుమతిగా అందుకున్నారు.

ఘంటావారిపాలెంలో సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శావల్యాపురం: వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఘంటావారి పాలెం గ్రామంలో కాపు యువసేన రాష్ట్ర అధ్యక్షులు కర్ణా శ్రీనివాసరావు అధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుదవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేసి సిఎంకి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, వైయస్సార్ సిపి నాయకులు తేల్రపోలు రాఘవేంద్రరావు, రవీంద్ర బాబు, మలిశెట్టి నరేష్, తోటా ప్రసన్న, వడ్రాణం నాగేశ్వరరావు, గోనుగుంట్ల నారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యడ్లపాడులో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి శోభారాణి హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నరసరావుపేట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ టి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డలను చక్కగా పెంచాలని, వారికి ప్రభువు యొక్క దివ్య సందేశాన్ని అందించాలని కోరారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆర్. గోపీనాథ్, డాక్టర్ ఎస్ హెచ్ శ్యాంసన్, డాక్టర్ ప్రసాద్ నాయక్, సిహెచ్ఓ.ఎస్ పున్నారావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దైవ ప్రార్ధనలు చేశారు.

కర్లపాలెం మండలంలో జగన్ జన్మదినోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కర్లపాలెంలో పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కర్లపాలెం పంచాయితీ వద్ద సర్పంచ్ నక్కా లలితకుమారి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. పేరలిపాడు గ్రామంలో సర్పంచ్ కాగిత కరుణకుమారి సచివాలయ సిబ్బంది గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేశారు. యాజలి సర్పంచ్ నాదేండ్ల భానుప్రసాద్ యువతతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.యాజలిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యాజలి సురేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైస్ ఎంపీపీలు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, ఎంపీటీసీలు తాండ్ర సాంబశివరావు, షేక్ ఆసీఫ్, రాతంశెట్టి లక్ష్మణరావు, నాయకులు మందపాటి పరమానందకుమార్, యల్లావుల ఏడుకొండలు, ఆట్ల నాగేశ్వరరెడ్డి, మార్పు బెనర్జీ తదితరులున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వినుకొండ మండల పరిధిలోని నరగాయపాలెం గ్రామంలో సీసీ రోడ్డుకు శాసనసభ్యులు బుధవారం శంకుస్థాపన చేశారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంలో గ్రామాల్లో ఉన్న రోడ్డు అధ్వానంగా మారిందని తక్షణం సీసీ రోడ్డు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తులు చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు మార్గం గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన మేరకు స్పందించిన ఎమ్మెల్యే బుధవారం సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపనచేశారు.